మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

తాడూరు మండలంలో కలెక్టర్ పర్యటన

వైద్య సిబ్బంది గైర్హాజర్‌పై నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్‌వోకు ఆదేశం

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తాడూర్ మండల కేంద్రంలోని శివారులో గల 401,406 సర్వే నెంబర్లలో బంగారిల సునిత, ఈరోల్ల పకీరయ్య, ఈరోల్ల బాలప్ప, ఈరోల్ల వీరయ్య, నూకలయ్య యజమానులు తమ ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తును ఆ స్థలం వద్ద ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమానుల ప్లాట్లకు సంబంధించిన పత్రాల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పత్రాలు సరిగ్గా లేని వాటిని పెండింగ్‌లో ఉంచాలన్నారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ధరణి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న 33 ఫిర్యాదులను పరిష్కరించాలని తహసీల్దార్ ప్రమీళను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ గత రెండు రోజుల నుంచి హాజరు కావడం లేదని తెలుపగా, కలెక్టర్ వెంటనే డీఎంహెచ్ఓకు ఫోన్ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విధులకు హాజరు కాని వైద్య సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని ఆయన డీఎంహెచ్ఓను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి రాంమోహన్‌రావు, తహసీల్దార్ ప్రమీళ, ఎంపీడీఓ జ్యోతి పరిష్య, ఎంపీఓ బ్రహ్మచారి, కార్యదర్శి ఉన్నారు.

సాధికార కమిటీ ఏర్పాటు

పేద ఖైదీలకు సాయం అందించేందుకే : కలెక్టర్ విజయేంద్రబోయి వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 24 ప్రభాతవార్త : బెయిల్ పొందిన్యూరిటీ, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేని పేద ఖైదీలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం జిల్లా స్థాయిలో సాధికార కమిటీని ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. జైలునుండి విడుదలయ్యేందుకు బెయిలు పొందినప్పటికి ఆర్థికలేమి కారణంగా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేని పేద ఖైదీలకు ఉద్దేశించి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సాధికారిక కమిటీ మొదటి సమావేశాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ మందిరంలో నిర్వహించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ, జిల్లా ఎస్పీ, జిల్లా జైలు సూపరింటెండెంట్, సంబంధిత జైలు ఇంఛార్జి జడ్జిలు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ మొదటి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొంత మంది పేద ఖైదీలు జైలునుంచి విడుదలయ్యేందుకు బెయిల్ పొందినప్పటికి స్యూరిటీ, అదేవిధంగా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేని కారణంగా ఆలస్యమవుతున్నదని, అలాంటి వారికి ఆర్థికసాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకించి ఉత్తర్వులు జారీ చేసి జిల్లా, రాష్ట్రస్థాయిలో సాధికారత కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన జిల్లా సాధికారత కమిటి మొదటి సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సాధికార కమిటీ నోడల్ అధికారిగా జిల్లా ప్రొహిబిషన్ అధికారిని నియమించాలని కమిటీ నిర్ణయించింది. తిరిగి ఈనెల 30న కమిటి సమావేశం కావాలని తీర్మానించింది. ఈ కమిటీ ద్వారా పేద ఖైదీలకు సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ డి.జానకి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ, ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి ఇందిర, జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ. వెంకటేశం తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రెవెన్యూ రికవరీ యాక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 24 ప్రభాతవార్త : తహశీల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎవరైనా సకాలంలో చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ద్వారా సదరు వ్యక్తి నుండి రికవరీ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉటుందన్నారు. ఈ యాక్టివ్ ప్రకారం మొదటగా మొండిబకాయిలు ఉన్న వ్యక్తికి ఫారం-1 ద్వారా నోటీసు జారిచేయడం జరుగుతుందని 15 రోజుల్లోగా ప్రభుత్వానికి కట్టాల్సిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఈ నోటీసు ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికి చెల్లించని పక్షంలో ఫారం -2 జారీ చేసి నోటీసు అనంతరం సదరు వ్యక్తి చరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికి చెల్లించి తన చరాస్థిని తీసుకువెళ్లిన పక్షంలో ఫారం-3 జారీ చేసి చారాస్తిని వేలం వేసి ప్రభుత్వానికి రావాల్సిన మొత్తాన్ని రాబట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చేసేటప్పుడు తగు రీతిలో పంచానామా చేయడం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. అనంతరం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఎలక్టర్ల మార్పులు చెర్పులు కొత్త ఓటర్ల వివరాలు సేకరించాలని అదేవిధంగా రికార్డులు సరిగ్గా నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. 1-1-2008 కంటే ముందు జన్మించిన వారందరిని కొత్త కోట ఎలక్టర్ల జాబితాలో చేర్చేందుకు ఫారం 6 ఇచ్చే విధంగా బిఎల్ఓ లకు సూచనలు ఇవ్వాలన్నారు. స్పెషల్ సెమ్మరి డివిజన్లో కొత్త పోలింగ్ స్టేషన్లో ప్రతిపాదనలు రేషనలైజేషన్ ప్రతిపాదనలు చేయాలని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేసి స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల కలెక్టర్ సంతోష్ ప్రాజెక్టుల బాట..

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఆగష్టు 24 ప్రభాతవార్త: జిల్లాలోని ప్రాజెక్టులను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. శనివారం జూరాల ప్రాజెక్టుతో పాటు గూడెందొడ్డి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ ఇరిగేషన్, పంప్ హౌస్ లను సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం ఎంత ఉంటుంది. నీటిని విడుదల చేయు విధానం, ఖరీఫ్ రబీ సీజన్ కు ఆయకట్టుకు నీటి విడుదల చేసే విధానం తదితర వివరాలను ఇంజనీర్లతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ జూరాల ప్రాజెక్టు పూర్తి నేటి సామర్థ్యం 9.658 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిలువ 9.481 టీఎంసీలు ఉందని తెలిపారు. ప్రస్తుతం 10 గేట్లను తెరిచి 41వేల క్యూసెక్కులు, పవర్ జనరేషన్ కోసం 37వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. నెట్టంపాడు లిఫ్టు చేస్తున్న కెనాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. గూడెందొడ్డి రిజర్వాయర్‌ను పరిశీలించి, వివరాలను తెలుసుకున్నారు. రిజర్వాయర్ కింద 6వేల ఎకరాల ఆయకట్టు ఉందని, 1.190 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 1.190 టిఎంసిల నుండి 10 టీఎంసీల వరకు నీటి సామర్థ్యన్ని పెంచాలనుకుంటే దాదాపుగా 300 ఎకరాల అవసరం ఉంటుందని, అందుకు వేల కోట్ల నిధులు అవసరం పడుతుందని ఇంజనీర్లు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా స్టేజ్-1, స్టేజ్-2 పంపు హౌస్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట ఇంజనీర్లు ఈఈ రహీముద్దిన్, డ్యామ్ ఈఈ జుబేర్, డిఈ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి

లోపాలను సవరించి.. రైతులకు మేలు చేయడమే లక్ష్యం

- నూతన ప్రతిపాదిత రెవెన్యూ చట్టం 2024 ముసాయిదాపై అవగాహన సదస్సులో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి
- వనపర్తి కలెక్టరేట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, హాజరైన ఎమ్మెల్యేలు

మాట్లాడుతున్న జి చిన్నారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 24 ప్రభాతవార్త : ప్రస్తుత 2020 రెవెన్యూ చట్టం (ఆర్ఓఆర్)లో ఉన్న లోపాలను సవరించి రైతులకు మేలైన చట్టాన్ని తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టం (రైట్స్ ఆఫ్ రికార్డు) 2024 ముసాయిదాపై అన్ని జిల్లాలో బహిరంగ చర్చ ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నాదని జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి తెలిపారు. ఇందులో భాగంగా ముసాయిదా చట్టాన్ని ప్రజలకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని, సిసిఎల్ఏ వెబ్‌సైట్‌లో సైతం ఇది ఉందని తెలిపారు. నూతన ప్రతిపాదిత రెవెన్యూ చట్టం 2024 ముసాయిదాపై శనివారం మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సదస్సు, చర్చకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన రెవెన్యూ చట్టం 2024 ముసాయిదాపై సలహాలు, సూచనలను తీసుకోవడం జరుగుతున్నదని, చట్టంలో ఎలాంటి అంశాలు పొందుపరిస్తే బాగుంటుందో తెలియజేయాలని కోరారు. వీటన్నింటిని క్రోడీకరించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎలాంటి లోపాలు లేకుండా గ్రామస్థాయిలో ఎలాంటి యంత్రాంగం అవసరమో తెలిపిన సలహాలు, సూచనలన్నింటిని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆమె తెలిపారు. అంతకు ముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు ప్రతిపాదిత నూతన రెవెన్యూ చట్టం 2024లో పొందుపరిచిన సెక్షన్లు, ఉపసెక్షన్లు, క్లాజులను వివరంగా సమావేశానికి హాజరైన వారికి తెలియజేశారు. ఈ చర్చలో పలువురు విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు, పౌర సంఘాల ప్రతినిధులు, భూమితో సంబంధం ఉన్న ఎన్జీఓలు, మేదావులు, వారి వారి సలహాలు, సూచనలు తెలియజేశారు. సమావేశంలో పలువురు తెలిపిన సలహాలు, సూచనలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా నూతన ప్రతిపాదిత రెవెన్యూ చట్టంపై సలహాలు, సూచనలు రాతపూర్వకంగా ఇస్తే వాటిని సైతం ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి శంకర్ కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయవద్దు : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 24 ప్రభావార్త : తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో చేయాల్సిన మార్పు చేర్పులపై ప్రజలు ఇచ్చే సలహాలు సూచనలు అన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ.డి.ఓ.సి) సమావేశ మందిరంలో కొత్త (ఆర్.ఓ.ఆర్ బిల్లు -2024) తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం -2024 పై సలహాలు సూచనలు చేసేందుకు న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రెవెనన్యూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో పొందుపరచిన అంశాలు ఏంటి, ధరణి పోర్టల్ లో ఉన్న అంశాలు ఏంటి, 2020 లో తెచ్చిన ధరణి చట్టాన్ని మార్చి కొత్తగా చట్టం చేయాల్సినవసరం ఏమొచ్చింది అనే అంశాలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భువని సునీల్ కూలంకషంగా విడమరచి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సునీల్ మాట్లాడుతూ 1936 నుండి ఇప్పటి వరకు (6) భూ చట్టాలను తీసుకురావడం జరిగిందని, 2020 లో తెచ్చిన ధరణి చట్టం ద్వారా చాలా సమస్యలు వచ్చి పడ్డాయన్నారు. కొన్ని లక్షల ఎకరాల భూమి పార్ట్ బి లో చేరిపోయిందని, భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారుల వద్ద ఎలాంటి అధికారం లేకుండా పోయిందన్నారు. అన్ని సమస్యలకు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాల్సిన

మాట్లాడుతున్న వనపర్తి కలెక్టర్ సంతోష్

పరిస్థితి ఏర్పడిందని అందుకే ధరణి చట్టంలో మార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. 2024 చట్టం ద్వారా వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయేతర భూమికి సైతం హక్కుల రికార్డు అందజేసే వీలు కల్పించిందన్నారు. సెక్షన్-4 ప్రకారం పార్ట్ బి లో ఉన్న వాటిని సైతం మార్పులు చేసుకోవచ్చని చెప్పారు. ఆధార్ కార్డు మాదిరి ప్రతి భూకమతానికి ముందుగా తాత్కాలిక భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, సమగ్ర సర్వే తర్వాత శాశ్వత భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. మ్యూటేషన్ విషయంలో 18 రకాలుగా భూ బదలాయింపు జరిగేందుకు అవకాశం ఉందని గడువులోగా మ్యూటేశన్ చేయడం కొత్త చట్టంలో నిర్దేశించడం జరిగిందన్నారు. సాదా బైనామాలను సైతం క్రమబద్ధీకరించేందుకు కొత్త చట్టంలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రికార్డుల సవరణకు, చిన్న చిన్న తప్పులను సవరించుకునేందుకు కోర్టుకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారులకు అప్పీల్ చేసుకునే సదుపాయం కొత్త చట్టంలో అవకాశం కల్పించిందన్నారు. తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో ఇంకా మెరుగైన విషయాలు చేర్చడానికి, అత్యధిక ప్రజలకు ఉపయోగపడే అంశాలపై సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా సదస్సుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ, ఉపాధ్యాయ ఉద్యోగులను రిటైర్టు ఉద్యోగులను కోరారు. చాల మంది తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ దరణి లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు మేలు కలిగే విధంగా కొత్త భూహక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు. సహజ సిద్ధమైన భూమి పై హక్కులను కల్పించేందుకు 1853 లో అప్పటి నావాబు సాలార్జన్ సర్వే చేసి భూ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరెస్ట్ చేత సర్వే చేయించి చైనా సిల్క్ బట్ట పై నక్షా ముద్రించడం జరిగిందన్నారు. గ్రామాల్లో భూ రికార్డులను కాపాడటానికి అధికారి ఉండాలని సూచించారు. త్వరలో కవుల రైతులకు న్యాయం చేయడానికి కవులు చట్టం రాబోతుందని తెలియజేశారు. భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంత మంది స్వలాభం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని, ధరణి వల్ల అన్నదమ్ముల మధ్య పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. ధరణి వల్ల దాదాపు 20 లక్షల పట్టా భూములు ప్రోహిబిటెడ్ జాబితాలో చేరాయని వాపోయారు. గ్రామాల్లో దేవాలయ భూములు చాలా ఉన్నా యని వాటికి సైతం భూ హక్కులు

-మిగతా4లో

గుర్రంగడ్డ సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా..

గద్వాల జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ

ట్రాక్టర్ పై గ్రామంలో పర్యటిస్తున్న సరితమ్మ

గద్వాల ఆగష్టు 24 ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని గుర్రంగడ్డ గ్రామ సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని జెడ్పి మాజీ చైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితమ్మ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా గుర్రంగడ్డ ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గద్వాల మండలంలోని గుర్రంగడ్డ గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తన హయాంలో జెడ్పి నిధుల మంజూరు చేసి నిర్మించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్, బిసి కమిటీ హాల్‌లను ఆమె పరిశీలించారు. బీరేల్లి ఒడ్డున నుంచి గుర్రంగడ్డ గ్రామానికి బోటులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గుర్రం గడ్డను సందర్శంగా గ్రామంలోని ప్రజలు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ అమ్మవారిని దర్శించుకుని, మొక్కలు

-మిగతా4లో..

గడువు కన్నా ముందే రికవరీ యాక్ట్..

- రైస్ మిల్ ట్రేడర్లను భయాభ్రాంతులకు గురి చేస్తున్న అధికారులు
- ఆస్తులను జప్తు చేస్తే ట్రేడర్స్ ప్రతిష్టకు భంగం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దాడులను ఆపాలి
- రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే మేఘారెడ్డి తో మాట్లాడుతున్న రైస్ మిల్లర్లు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 24 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా రైస్ మిల్లర్లు ధర్నాకు దిగా రు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడు తూ గడువు కన్నా ముందే రికవరీ యాక్ట్ ఉపయోగించి రైస్ మిల్లర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, తక్షణమే ఈ దాడులను ఆపాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి అని మాట్లాడారు. మాకు ఇచ్చిన గడువు 27 సెప్టెంబర్ వరకు ప్రభు త్వం నిర్ణీత గడువు కాలం ఇచ్చింది. అధికారుల సమన్వయం లోపంతో మాపై దాడులు చేయడం భయభ్రాంతులకు గురి చేయడం, మా ప్రతిష్టకు బంగం కలిగించడం ఎంతవరకు సబ బూ అని అన్నారు. అధికారులు ఇండ్లలో నివసిస్తున్న ఇంట్లోకి వచ్చి నిత్యవసర వస్తువులు జప్తు చేయడం ఏంటని అడుగుతున్న కొత్తకోట మండలంలోని నాటవెల్లి గ్రామం సమీపాన ఉన్న రైస్ మిల్లు యజమాని ఇంటిపై, రెవెన్యూ అధికారులు పోలీసు బృందం తో కలిసి ఆస్తులు జప్తు చేస్తే వారి ప్రతిష్టకు బంగం వాటిలినట్లు కాదా అని అడుగుతున్నా అన్నారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గతంలో ఉండే టెస్టింగ్ మిల్లింగ్ 67 శాతం ఆవుటను పునర్ సమీక్షించాలి అని కోరారు.

రైస్ మిల్లర్లతో మాట్లాడిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలో కూర్చున్న మిల్లర్లతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని గడువు లోపల ఇవ్వాలి. 33 జిల్లాలో వనపర్తి చాలా వెనకబడి పోయింది, అధికారులకు ప్రభుత్వం నుంచి ఒత్తిడి తెస్తున్నారు. సకాలంలో ప్రభుత్వాన్ని చెల్లించినట్లయితే సమస్యలు రావు అని ఆ రైస్ మిల్ యజమానులతో మాట్లాడారు.

రైస్ మిల్లర్ ఆస్తులు జప్తు

వరి ధాన్యానికి ఇవ్వవలసిన బియ్యం (సిఎంఆర్) పట్ల డిఫాల్టర్‌గా మారడంతో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ చట్టాన్ని అమలు చట్టం చేసి వెంకటేశ్వర ట్రేడర్స్ యజమాని వెంకటరమణ ఇంట్లో ఉన్న మారుతి షిఫ్ట్ డిజైన్ కారు, ఎల్ఈడి టీవీ, రిఫ్రిజిరేటర్, ఏసి, ఇన్వేటర్ బ్యాటరీస్ ఆస్తులను జప్తు చేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ప్రభుత్వం రికవరీ సొమ్ముపై పలు దఫాలు గడువు ఇచ్చిన తిరిగి సొమ్మును చెల్లించలేకపోయారని అందుకు రెవెన్యూ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకున్నాం అని తెలిపారు. చట్టం ముందు అందరం సమానమే అని ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరికైనా ఇవే చట్టాలు వర్తిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ శివ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పర్వతాలు, ఎంపీడీఓ రవీందర్ బాబు పాల్గొన్నారు.

ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియను

వేగవంతం చేయండి

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి జూపల్లి వినతి
- సెప్టెంబరు నెలాఖరులోగా టెండర్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రం అందజేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: కృష్ణా నదీపై సోమశిల (తెలంగాణ) - సంగమేశ్వర (ఆంధ్రప్రదేశ్) మధ్య డబుల్ డెక్కర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ వేగవంతమయ్యేలా చూడాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రివర్యులు నితిన్‌గడ్కరీని ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని వివిధ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా నదీపై రూ.1,082.56 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఐకానిక్ తీగల వంతెన నిర్మాణ ప్రక్రియ వివిధ కారణాల వల్ల గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉందని, నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని నితిన్‌గడ్కరీని కోరారు. ఈ వంతెన నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో పర్యావరణ, దేవాలయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా 2 రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి 70 నుంచి 80 కిలో మీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉందని, గంటన్నర ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని, అంతే కాకుండా ప్రయాణీకులు పడవ ప్రమాదాల భారిన పడకుండా సురక్షిత ప్రయాణానికి దోహద పడుతుందని వివరించారు. చుట్టు విశాలైన శ్రీశైలం జలాశయం, నల్లమల్ల అడవి, ఎత్తైన పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన తెలంగాణ వైపున లలితాసోమేశ్వర ఆలయం,

బసవేశ్వర విగ్రహావిష్కరణకు తరలిరండి

బసవేశ్వర విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మక్తల్,ఆగష్టు 24 ప్రభాతవార్త : పట్టణ సమీపంలో దండు క్రాస్ రోడ్డు దగ్గర వీరశైవ లింగాయత్ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ ఈనెల 30న ఘనంగా నిర్వహించ డం జరుగుతుందని, మక్తల్ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నేరడుగాం పశ్చిమాద్రి విరక్త సంస్థానం పీఠాధిపతి శ్రీశ్రీ పంచమ సిద్ధిలింగ మహాస్వామి పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను శనివారం స్థానిక మల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ విశ్వగు రు మహాత్మా బసవేశ్వర స్వామి అడుగు జాడల్లో నడుస్తూ,సమాజ హితం కోసం పాటుపడాల న్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ వీరశైవ లింగాయత్ పరిషత్ సంఘం గౌరవాధ్యక్షులు దూది బస్వరాజ్, తిప్పయ్యస్వామి,అధ్యక్షులు దొడ్డప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్‌కుమార్, సభ్యులు వీరేశం, బసవరాజ్, పూజ శివరాజ్, కర్నె జగదీష్, దేవేంద్రప్ప, సోమశేఖర్, దూది సుధాకర్, రాజశేఖర్, గౌళి అంబ్రేష్, కాంతికుమార్, మితాయి రాకేష్, మఠం సురేష్, కున్సి సిద్దు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే లైసెన్స్ రద్దు: పీయూ రిజిస్ట్రార్

కూరగాయల నాణ్యతను పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 24 ప్రభాతవార్త : ఆహార పదార్థాల విష యంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. పాలమూరు యూనివర్సిటీలో కృష్ణవేణి మహిళా వసతి గృహాన్ని శనివారం రిజిస్ట్రార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన కూరగాయలు, బియ్యం, మసాలా దినుసులు పంపిణీ చేయక పోతే లైసెన్స్ రద్దుచేస్తామని గుత్తేదారులను హెచ్చరించారు.స్టోర్ రూమ్‌లో మసాలా దినుసులపై ఎక్స్పైరీ తేదీని,బియ్యం ఎన్నిబస్తాలు ఉన్నాయో స్టాక్ రిజిస్టర్‌లో సరిచూసి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వర్కర్స్ శుభ్రత పాటించి ఆహార పదార్థాలను వడ్డించాలని, గదులలో బాత్‌రూమ్‌లలో ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కేర్ టేకర్స్‌కు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణయ్య, వార్డెన్స్ మాధురి మోహన్, కల్పన, కేర్ టేకర్స్ రిజిస్ట్రార్‌తో పాటు ఉన్నారు.

నాభి శిలలకు ప్రత్యేక పూజలు

నాభి శిలలకు ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

మక్తల్,ఆగష్టు 24 ప్రభాతవార్త : పట్టణంలోని నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఉన్న నాభిశిల (బొడ్రాయి)లకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడాది మక్తల్ పట్టణంలో బొడ్రాయి ప్రతిష్టాపనలు నిర్వహించి శనివారంతో ఏడాది గడిచిన సందర్భంగా పూజలను నిర్వహించారు. అంతకు ముందు స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామ కళ్యాణ మంటపంలో హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.మాజీ ఎంపిపి బి. కొండయ్య, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, సూర్యనారాయణ, కర్నిస్వామి, మధుసూదన్‌రెడ్డి, నీలప్ప, అడ్వకేట్ దత్తాత్రేయ, మల్లికార్జున్, రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్, లక్ష్మణ్, నాగప్ప, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన గువ్వలోనిపల్లి చిన్నారులు

ఉప్పునుంతల,ఆగష్టు 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని గువ్వలోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డిపార్టుమెంట్ ఆఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చర్ తెలంగాణ ప్రభుత్వం, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన దేశభక్తి పాటల పోటీలలో నాలుగవ తరగతి చదువుతున్న హేమలత, పునిత రెండవ తరగతి చదువుతున్న రిషిత, మూడవ తరగతి చదువుతున్న లిపి ప్రతిభ కనబర్చి ప్రశంసా పత్రాలను పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందునాయక్ తెలిపారు. ప్రాతమిక స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు పొందిన చిన్నారులను మండల విద్యాధికారి శంకర్‌నాయక్ ఉపాధ్యాయులను అభినందించారు. చిన్నారుల ప్రతిభ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు చైతన్య, రమేష్ గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, ఆగస్టు 24 ప్రభాతవార్త:వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన శెట్టిపల్లి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్‌పరామర్శించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందించారు. అదే విధంగా గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పడకంటి వెంకటేష్ రూ.3 వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తరుపన రూ. 5వేలు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నెళ్ళ శ్రీనివాస్ రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాలు అందించారు. కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, పర్వతాలు, పూరి రమేష్, రాధకిషన్‌గౌడ్, కృష్ణయ్య, బాలకృష్ణ, రామార్జున్, వెంకోబా, బాలీశ్వర్, రాజశేఖర్, బాలరాజు, శంకర్, నరేష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా సీఎం సహాయనిధి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

కొత్తకోట ఆగష్టు 24 ప్రభాతవార్త : బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండలం రాయిని పేట్ గ్రామానికి చెందిన కిషన్ నాయక్ మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని పేర్కొన్నారు. అలాగే వివిధ కారణాలతో ఆపరేషన్ చేసుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులో ఉన్న కుటుంబాలకు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్ఓసి ద్వారా ఆపరేషన్ కు చెక్కులు అందజేస్తున్నామని తెలిపారు. అనారోగ్యానికి గురైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని తెలిపారు. పార్టీలకతీతంగా అందరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముందుగా కొత్తకోట పట్టణంలో సాయి దాబ రాజారెడ్డి ఏర్పాటు చేసిన సాయి ట్రేడర్స్ షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా ఉర్సు వేడుకలు

దేరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: దేవరకద్రలో స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో కొలువుదీరిన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా 4వ ఉర్సు వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా ప్రారంభం ముగిసాయి. ప్రతి ఏడాది మొహ్మద్ గౌస్‌బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్‌బాబా సజ్జాదెనషీన్, కార్యనిర్వహకుడు షేక్ మైనద్దీన్ సారథ్యంలో ఈ ఉర్సు వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలకు నిర్వహకులు నిర్వహించారు.ఈ సందర్భంగా గుసూల్‌షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే సందల్‌షరీఫ్ (గందోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహించారు.హైద్రాబాద్‌లోని రహ్మత్‌నగర్‌లో ఉన్న కే,భాస్కరాచారి ఇంటి నుండి గందాన్ని తీసుకొని వచ్చారు.అనంతరం దేవరకద్రలో బాబా గందాన్ని పెద్దఎత్తున ఊరేగించారు. ఖత్మే ఖురాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉర్సు వేడుకల సందర్భంగా హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా సమాదిని రకర కాల పూలతో అలంకరించారు.అలాగే దర్గాను రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయ మానంగా ముస్తాబుచేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో దేవరకద్రకు తరలివచ్చారు.

మన్యంకొండలో భక్తుల శ్రావణమాసం పూజలు

- దేవస్థానానికి పోటెత్తిన భక్తులు - కొనసాగుతున్న శ్రావణమాస విశేషోత్సవ పూజలు

మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

శ్రీదేవిభూధేవి సమేతంగా వెంకటేశ్వరస్వామి

దేవరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం శనివారం భక్తుల శ్రావణమాసం పూజలు కొనసాగాయి. శ్రావణమాసం శనివారం సందర్భంగా మన్యంకొండకు భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు.దీంతో మన్యంకొండలు భక్తులలో పులకించిపోయాయి.జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి తరలివచ్చారు.ఈ నెల 5నుండి మన్యంకొండలో శ్రావణ మహోత్సవ పూజలు ప్రారంభం అయ్యాయి.ప్రతి ఏడాది దేవస్తానంలో శావణమహోత్సవ పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో శ్రావణ మాసం పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల సెప్టెంబరు 8వరకు స్వామివారి సన్నిధిలో ఈ విశేషోత్సవాలు జరుగనున్నాయి.దేవస్థానంలో శ్రావణమాసం పూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

స్వామి వారికి విశేషపూజలు..

ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం శ్రీ లక్ష్మీసహస్ర నామార్చనపూజ,మద్యాహ్నం విష్ణుసహస్రనామార్చన,హనుమద్దాసుల వారి భజన పారాయణం,శాంతి హోమం,సాయంత్రం శ్రీ వెంకటేశ్వర సహస్రనామార్చన,శ్రీ రామ సహస్రనామార్చన,భజన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు ముందుగా దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు అచరించారు.అనంతరం స్వామి వారి దర్శనానికి బారులు తీరారు.జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకోన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. వ్రత మండపంలో వ్రతాలు నిర్వహించారు.దీంతో దేవస్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది.

స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు

విశేషదినోత్సవం సందర్భంగా మన్యంకొండలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.స్వామి వారిని రకరకాల పూలు, వివిధ బంగారు ఆహరణాలతో సార్వాంగ సుందరంగా అలంకించారు.దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూ ధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్ష కుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఆగష్టు 24 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్, గద్వాల మండలంకు సంబంధించిన కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గద్వాల టౌన్, గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన 24 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ధరూర్ మండలంలోని వివిధ గ్రామాల చెందిన 7గురికి, కెటిదొడ్డి మండలం పరిధిలోని వివిధ గ్రామంలోని ఆడపడుచులకు 9 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో నన్ను ఆశీర్వదించి మరొక్కసారి ఎమ్మెల్యేగా గెలుపించి ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఎన్నికల తర్వాత కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచాక మీ అందరి సహకారంతో గద్వాల అభివృద్ధిని సాధించడం జరిగిందని, అదే విధంగా గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి గావించి రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో ఉండేవిధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కొరకు అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేరడం జరిగిందని, భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏవిధంగా అభివృద్ధి చేసుకున్నామో భవిష్యత్తులో కూడా అదే విధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని, దానికి మీ అందరి సహాయ సహకారాలు కూడా ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు. కొందరు కళ్యాణలక్ష్మి చెక్కు లు రావని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారని, అలాంటివి ఏమీ లేవని అర్హులైన ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి చెక్కులను నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను అందిస్తుందని అన్నారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణరెడ్డి, రమేశ్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, పూడూరు కృష్ణ, రిజ్వాన్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు చక్రధర్ రావు, రాధాకృష్ణారెడ్డి, గోవిందు , ధర్మ నాయుడు అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మికాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నీలేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, కురుమన్న, జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, నర్సింహులు, మన్యం, రామాంజనేయులు, వెంకట్‌రెడ్డి, వంట భాస్కర్, జాన్ మబ్బులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

- డాక్టర్ కే.సంపత్‌కుమార్ - స్విట్స్‌లో ఘనంగా ఓరియెంటేషన్ దినోత్సవం వేడుకలు

ప్రసంగిస్తున్న డాక్టర్ కే.సంపత్‌కుమార్

దేవరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డాక్టర్ కే.సంపత్‌కుమార్ అన్నారు. దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి శ్రీ విశ్వేశ్వరయ్య ఇంజనీర్ కళాశాలలో(స్విట్స్) శనివారం ఓరియెంటేషన్ దినోత్సవం వేడుకలను నిర్వహించారు.ప్రతి ఏడాది కళాశాలలో ఓరియెంటేషన్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ కే.సంపత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రార ంభించారు.ఈ సందర్భంగా కళాశాల సెమినార్ భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో విధ్యార్థులనుద్దేశించి సంపత్‌కుమార్ ప్రసంగించారు.తాము చదివే కళాశాలలోని వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లక్ష్యంతో ముందుకు వెళ్తే వారికి తప్పక విజయం వరిస్తుందన్నారు.

చదువే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలి:డీన్ సుధాకర్

అలాగే కార్యక్రమంలో కళాశాల డీన్ కే.సుధాకర్ ప్రసంగిస్తూ విధ్యార్థులు చదువే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. అప్పుడే అనుకొన్న లక్ష్యానికి సునాయసంగా చేరుకోగల్గుతారన్నారు.డ్రగ్స్‌కు,ర్యాగింగ్‌కు విధ్యార్థులు దూరంగా ఉండాలన్నారు.విధ్యార్థుల భవిష్యత్తుకు కళాశాల అద్యాపకులతో పాటు వారి తల్లితండ్రుల పాత్ర కూడ ఉందన్నారు.రోడ్డుపై వెళ్ళేటప్పుడు ఖచ్చితంగా రోడ్డు నియమాలు పాటించాలన్నారు.ప్రిన్స్‌పాల్ పి.సుధాకర్ ప్రసంగిస్తూ విధ్యార్థులు సెల్‌ఫోన్లకు బానిస కాకూడదన్నారు.సోషల్‌మీడియాలో వచ్చే వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు.వాటిలో కేవలం మంచిని మాత్రమే స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జయంతి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు బి.బాలేశ్వర్,ఉపాధ్యక్షుడు లక్ష్కీకాంత్‌రెడ్డి,కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,కోశాధికారి సూర్యనారాయణ,కన్వీనర్ శ్రవణ్‌కుమార్,వైస్ ప్రిన్స్‌పాల్ తేజవర్దన్‌లతో పాటు ఆయా విభాగాల అధిపతులు,విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

వెల్దండ, ఆగస్టు 24 ప్రభాతవార్త:ప్రతి విద్యార్థి భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని ఏఈఓ గణేష్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు భూసార ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ గణేష్ మాట్లాడుతూ తమ పొలాల్లో భూసార పరీక్షలు చేసి నేట స్వభావాన్ని గుర్తించి పంటలు సాగు చేయాలన్నారు. భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, అమర్‌సింగ్,దానయ్య,శివ ఉన్నారు.

22.6 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

దేవరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం శనివారం నాటికి 22.6 ఫీట్లకు చేరింది.జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్ లోకి తరలింపు కొనసాగుతుంది. ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కుడి,ఎడమ కాలువల ద్వారా నీటిసరఫరాను నిలిపివేశారు.కోయిల్ సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.

డిసిసిబి చైర్మన్‌కు ఘన సన్మానం

డిసిసిబి చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేర్ ఆగష్టు 24 ప్రభాతవార్త : ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డ నూతన డిసిసిబి చైర్మన్ మామిళ్ల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కారించి, అభినందనలు తెలియజేసారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్‌తో,తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రికవరీ సొమ్ముపై బచ్చు వెంకటరమణ ఆస్తులు జప్తు

ఆస్తులను జప్తు చేస్తున్న రెవెన్యూ అధికారులు

కొత్తకోట ఆగష్టు 24 ప్రభాతవార్త : కొత్తకోట మండలంలోని నాటవెల్లి గ్రామం సమీపాన ఉన్న వెంకటేశ్వర ట్రేడర్స్ యజమాని బచ్చు వెంకటరమణ పైన ఆర్ ఆర్ (రెవెన్యూ రికవరీ యాక్ట్) కింద జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదేశానుసారం శనివారం మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, పోలీసు బృందంతో కలిసి ఆస్తులు జప్తు చేసినట్లు తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న వరి ధాన్యానికి ఇవ్వవలసిన బియ్యం (సిఎంఆర్)పట్ల డిఫాల్టర్ గా మారడంతో రెవెన్యూ చట్టాన్ని అమలు చేశామని తెలిపారు. వెంకటేశ్వర ట్రేడర్స్ యజమాని వెంకటరమణ ఇంట్లో ఉన్న మారుతి షిఫ్ట్ డిజైన్ కారు, ఎల్ఈడి టీవీ, రిఫ్రిజిరేటర్, ఏసి, ఇన్వేటర్ బ్యాటరీస్ ఆస్తులను జప్తు చేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ప్రభుత్వం రికవరీ సొమ్ముపై పలు దఫాలు గడువు ఇచ్చిన తరిగి సొమ్మును చెల్లించలేక పోయారని అందుకు రెవెన్యూ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుందని తెలిపారు. చట్టం ముందు అందరం సమానమే అని ప్రభుత్వ నిబంధనలు ఉల్లాంఘిస్తే ఎవరికైనా ఇవే చట్టాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ శివ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పర్వతాలు, ఎంపీడీఓ రవీందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిమానిత్వం శ్రీ గెల్వలాంబ మాత..

- కోరిన కోర్కెలు తీర్చే కరుణరూపిని అమ్మవారు..

- సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ

వంగూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త:మహిళలు గల అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత. కోరిన వచ్చిన భక్తులకు కొంగు బంగారమై కోరిన కోర్కెలను తీర్చే కరుణ రూపిణి శ్రీ గెల్వలాంబ మాత అని సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ కొనియాడారు. వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ గెల్వలాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన ప్రముఖులకు ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామితో పాటు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ వంగూరు మండల ప్రజలు శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలిచి నిష్ట నియమాలతో, భక్తి శ్రద్ధలతో అమ్మవారికి దూప, దీప నైవేద్యాలు, బోనం కుండలు, గండ దీపాలను సమర్పించి తమ ఇంటిల్లిపాదిని సుఖ సంతోషాలతో చూడాలంటూ అమ్మవారిని వేడుకుంటారని, కరూణరూపిని గెల్వలాంబ మాత భక్తులు కోరిన కోర్కెలను తీర్చి వారికి అండగా నిలిచి గెలిపించే గెల్వలాంబ మాతగా కొనియాడబడుతుందని ఆమె పేర్కొన్నారు. గెల్వలాంబ మాతను భక్తులు కోరిన కోర్కెలను తీర్చి వారికి అండగా నిలువడంతో ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించి తమ కోర్కెలను తీర్చుకుంటారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కరుణ మహమ్మారి నుంచి మానవాళిని కాపాడి ప్రజలకు అండగా నిలువాలని, ఈ ప్రాంత ప్రజలను సల్లంగా చూసేందుకు సకాలంలో వర్షాలు కురిపించి రైతులు పండించిన పాడి పంటలు అభివృద్ధి చెందే విధంగా చూడాలని మోపతయ్య గెల్వలాంబ మాతను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, నాయకులు జనార్ధన్, భాస్కర్, శంకర్, శేఖర్, గెల

వంగూరు గెల్వలాంబ మాతను దర్శించుకున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

వంగూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త: వంగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గె ల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రామ కృష్ణ, వెల్దండ మండల ఆర్యవైశ్య మభసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పీఆర్ఓ మిర్యాల రాజయ్యలను అమ్మవారిని దర్శిం చుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని బోనాల ఊరేగింపు, జాతరను తిలకించారు. ఆలయానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రామకృష్ణ, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్యలను ఆలయ చైర్మన్ వెంకటస్వామి, కోశాధికారి జనార్ధన్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, ఆలయ సభ్యులు యాదగిరి గ్రామ పెద్దలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, శ్రీ బచ్చు రామకృష్ణ ,తదితరులు

చదువులో ఉన్నతంగా రాణించాలి

బిజినపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని బయోస్టాడ్ కార్యదర్శి విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. లట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో మారుమూల గ్రామాల రైతు కుటుంబాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్, సర్టిఫికెట్లు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఉపకార వేతనంగా ఒక్కొక్కరికి రూ. 2500ల చొప్పున 10 మంది విద్యార్థులకు అందజేశారు. ఆగ్రో రైతు సేవా కేంద్రం డీలర్ సోమిరెడ్డి కోరిక మేరకు బయోస్టాడ్ కంపెనీ ప్రతినిధులు శనివారం హెచ్ఎం తిరుపతయ్యకు మొత్తం రూ. 25 వేల నగదు చెక్కులను అందజేసినట్లు కంపెనీ కార్యదర్శి విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సామాజిక సేవ పరమావధిగా ఈ నగదుతో పాటు ధృవపత్రాలను అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ అచల్, కంపెనీ ఉద్యోగి సాయితేజ, మాజీ సర్పంచ్ జంగం వెంకటయ్య, మాజీ ఎంపిటిసి చంద్రగౌడ్, తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నోనిపల్లి ముంపుకు చెక్ పెట్టిన అధికారులు..

గద్వాల, ఆగష్టు 24, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో వరద ముంపు సమస్యకు అధికారులు చెక్ పెట్టారు. శనివారం చిన్నోనిపల్లి గ్రామాన్ని ఆర్డీఓ, తహసీల్దార్ అధికారులు సందర్శించి రిజర్వాయర్ నుండి నీటిని బయటకు పంపేందుకు చర్యలు చేపట్టారు. ఇటీవల భారీ వర్షాలకు చిన్నోనిపల్లి ముంపునకు గురి కాగా, తదనంతరం నీరు బయట కు వెళ్ళేందుకు చేపట్టిన పనులను లింగాపురం గ్రామ రైతులు అడ్డుకున్నారు. స్థానిక మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చొరవతో అధికారులు చిన్నోనిపల్లి సందర్శిం చి, రైతులతో చర్చలు జరిపారు. రిజర్వాయర్ కింద ఉన్న రైతులను ఒప్పించి, కాలువ తవ్వించి నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఆర్ఐ రాజు, ఆర్ అండ్ ఆర్ ఏఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్‌ను సందర్శించి నీటిని బయటకు పంపుతున్న అధికారులు

ఘనంగా పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

కల్వకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న పోచమ్మ అమ్మవారికి శనివారం బోనాలను పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, చిన్న రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివర్లో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం అనవాయితీ అన్నారు. అందులో భాగంగా మహిళలు సంప్రదాయ బద్దంగా బోనాలను తయారు చేసి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌నాయకులు తదితరులు ఉన్నారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

పాడి పరిశ్రమ నిరంతర ఆదాయ వనరు

బిజినపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త : పాడి పరిశ్రమ నిరంతర ఆదాయ వనరు అని, పశు పోషణతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐకెపి ఎపిఎం రజిత అన్నారు. మండల సమైక్య కేంద్రంలో స్వయం సహాయక సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎపిఎం రజిత మాట్లాడుతూ శ్రమైక జీవన సౌభాగ్యమే పెట్టుబడిగా జీవించే వారికి పాడి పరిశ్రమ లాభసాటి ఉపాధిగాను మహిళలకు నిరంతర స్థితి ఆదాయ వనరుగా విరాజిల్లుతోంది అన్నారు. పశు వైద్యాధికారి డా. జీవిత మాట్లాడుతూ పశుపోషణ సులువుగా చేపట్టవచ్చు. పాలు, పాల ఉత్పత్తులకు, మన జీవన విధానంలో అతి ముఖ్యమైన స్థానం ఉందన్నారు. పాలు, పాల పదార్థాలకు నిరంతర ప్రజాదరణ ఉంటుందని చెప్పారు. పశు పోషణలో మెళకువలు తెలుపుతూ, ఆధునిక శాస్త్రీయ పద్ధతుల ద్వారా పాల ఉత్పత్తుల పెంపుదల కొరకు సకాలంలో సలహాలు, సూచనలతో అవగాహన కల్పించారు. డిపిఎం నరసింహ, సమైక్య అధ్యక్షురాలు తిరుపతమ్మ, వెటర్నరీ డా. జీవిత, సిసిలు శంకర్, కమల, కళావతి, ప్రశాంత్, లక్ష్మణ్, రామస్వామి, అకౌంటెంట్, విఓఏలు పాల్గొన్నారు.

పశు పోషణపై అవగాహన కల్పిస్తున్న డా. జీవిత

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

మాగనూరు,ఆగష్టు 24 ప్రభాతవార్త : వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై అశోక్‌బాబు తెలిపారు. మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. అలాగే కారు అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని అన్నారు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని సూచించారు.

విశ్వహిందూ పరిషత్ మండల ప్రఖండ ఆత్మీయ సమ్మేళనం

తెల్కపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని యోగా భవనంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రఖండ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినట్లు మండల ప్రఖండ అధ్యక్షులు ఎత్తపు కిశోర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరశర్మ హాజరై మాట్లాడుతూ సమస్త హిందువులపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న దాడులు ఆకృత్యాలు చాలా విచారకరమని ఇటువంటి దాడులను నివారించి మూకల ను అడ్డుకోకపోతే సమస్త హిందూ జాతి మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ ఉగ్రవాదులు హిందువులపై జరుగుతున్న అకృత్యాలపై హిందువులు తెలుసుకుని ఇలాంటి వికృత చేష్టలను అడ్డుకుని ధర్మాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివయ్యగౌడ్, సహ కార్యదర్శి ఉమాపతి, కార్యదర్శి శివ కృష్ణ, టౌన్ అధ్యక్షులు రామకృష్ణ, భక్త తుకారాం, పోతుల మల్లేష్, వివిధ గ్రామాల విశ్వహిందూ పరిషత్ సభ్యులు వీరితోపాటు 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల కులస్తులకు కేటాయించాలి

గద్వాలటౌన్ఆగష్టు 24, ప్రభాతవార్త: ఎరుకల తెగ ప్రజలు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితంలో భాగంగా ఎరుకల తెగ ప్రజలు అభివృద్ధి కోసం ప్రభుత్వం మార్చి 14,2024 న జీవ ఎంఎస్ నెంబర్ 5 ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా పదవిని కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ఈసంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..దీనికోసం ఎరుకల హక్కులు పోరాట సమితి సంఘంలో పనిచేసే నాయకత్వం అనేక త్యాగాలు చేశారన్నారనీ, ఎరుకల తెగ ప్రజలను సామాజిక రాజకీయ చైతన్యాన్ని కల్పించాలన్నారు. ఎరుకల తెగ ప్రజలకు విద్యా, ఉద్యోగ సంక్షేమ ఆర్థిక, రాజకీయ, సామాజిక సాంస్కృతిక రంగాలలో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నాము అన్నారు. ఎరుకల జాతికి సంస్కృతిక రంగంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఏకలవ్యున్ని నాంచారమ్మల చరిత్రలను వెలుగులోకి తెచ్చిందన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 1997 ఆగష్టు 3న ఏర్పడి నేటి వరకు 2024 ఆగష్టు 3కు 27 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పనిచేసిందన్నారు. 1998 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె పల్లెకు కుర్రు పాదయాత్రను 1000 కిలోమీటర్లు చేసి ఎరుకల జాతికి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకురావడం జరిగినదన్నారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 సంవత్సరం నుంచి ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్‌చ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో వేలాది మందితో జిల్లా సదుస్సులు బహిరంగా సభలను నిర్వహించి ఎరుకల జాతి ప్రజలు సమస్యలను పరిష్కారం కోసం పోరాటం చేయడం జరిగినదన్నారు. ఎరుకల తీగ ప్రజల జీవనోపాధి వృత్తులను కాపాడుకోవడానికి పోరాటం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎరుకల ప్రజలపై జరుగుతున్న అన్ని విధాల దాడులను వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు. 1999 సంవత్సరంలో దేశవాళీ పండులను ప్రభుత్వం చంపివేతకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చి లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని కాపాడన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల గద్వాల జిల్లా కమిటీ అధ్యక్షులు వలుగుమాన ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సిలుమార్తు ఎల్లప్ప, కమిటీ సభ్యులు వెలుడు మాన్ మణిగిల్ల, సిలుమార్తు, రామచంద్రయ్య, ఎరుకల అర్జున్, ఎరుకల మహిళా కమిటీ సభ్యురాలు సరోజ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎరుకల సంఘ నాయకులు

గద్వాల టి ఎన్ జీ ఓ భవనాన్ని కాపాడండి

నడిగడ్డ విద్యావంతులు, మేధావులు, ప్రజలు డిమాండ్

గద్వాల, ఆగష్టు 24 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ లో ఉన్న టీఎన్జీవో భవనాన్ని ప్రైవేట్ వ్యక్తుల చేతిలో వెళ్లి పోయినదని దానిని కాపాడాలని విద్యావంతులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. టి ఎన్ జీ ఓ భవనం 2009 లో అప్పటి ఎమ్మెల్యే డీకే అరుణ ఎసిడిపి నిధులతో భవన నిర్మాణం కోసం నిధులు ఇచ్చారు. ఈ నిధులు ప్రజలు కట్టిన టాక్స్ లతో వచ్చిన డబ్బులు. ఈ భవనం ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల అవసరాలు అంటే సభలు, సమావేశాలు, ప్రయోజనాల కోసం నిర్మించిన భవనం. సామాజిక అవసరాల కోసం నిర్మించిన భవనం ను కమర్షియయల్ భవనం మార్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కింది భాగంలో రెండు శెటర్లు, పై అంతస్థులో మూడు శెటర్లు నిర్మించి ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. ఇటీవల ఒక ఆసుపత్రి కి లోపల ఉన్న భవనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. 2009 నుంచి భవనం అద్దెలకు సంభందించిన వివరాలు తెలుపటం లేదని కొందరు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇందులో కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆక్యుపై చేసుకోని అందులో హాస్పిటల్ ఓపెన్ చేశారు. ఇకనుండి మీటింగ్ లు గాని, ఏలాంటి ప్రోగ్రామ్ అక్కడ నడపడానికి రాదు. టీఎన్జీ ఓ భవనం ఉద్యోగుల సమస్యలు పరిష్కాం కోసం, ప్రజల సమస్యల, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సమావేశాల దూరం అవుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్యాక్రాంతం అవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే ప్రజా ఆస్తిని జిల్లా మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, వామపక్ష పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

పేటలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

నారాయణపేట టౌన్,ఆగష్టు 24 ప్రభాతవార్త : నియోజకవర్గం కృష్ణ మండలంలోని ముడుమాల్ గ్రామంలో యాదవేంద్రస్వామి మఠంలో దళిత యువకుడు వివాహం చేసుకోవడాన్ని నిరాకరించడంతో శనివారం జిల్లా కేంద్రంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ముడుమాల్ గ్రామానికి చెందిన దళిత ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందిన ఓబులేష్ అనే యువకుడు హిందూపూర్ యువతితో పెళ్లి చేసుకోవడం కోసం పెద్దలు ముడుమాల్ గ్రామంలోని యాదవేంద్రస్వామి దేవాలయంలో పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలయంలో పెళ్లి చేసేందుకు పూజారిని కోరగా నిరాకరించారన్నారు. చక్రపాణి ఆలయం బయటనే పెళ్లి చేసుకోవాలని ఆదేశించారని ఆరోపించారు. ఎన్నో తరాలుగా గుడి లోపల పెళ్ళిళ్లు జరుగుతున్నాయని ఇప్పుడు ఎందుకు బయట చేసుకోవాలని అడగగా సమాధానం చెప్పకుండా వెళ్లిపోరని అన్నారు. దిక్కుతోచని స్థితిలో గుడి బయట పందిరి వేసుకుని పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. ఇంత ఘోర అవమానాన్ని తట్టుకోలేక పెళ్లికి వచ్చిన కొంతమంది ప్రజాసంఘాలకు, మీడియాకు తెలపడంతో విషయం బయటకు వచ్చింది. ఈ విషయంపై పోలీసులు పూజారి చక్రపాణి అడగ గా మంత్రాలయం పీఠాధిపతులు పెళ్లిళ్లు గుడిలో జరిపించొద్దని చెప్పినట్లు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటి జిల్లా అధ్యక్షులు యు.మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప, సుతారి కృష్ణయ్య, బి.రమేష్, బొబ్బలి వెంకటేష్ మాదిగ ప్రజాపంథా పార్టీ నాయకులు ప్రశాంత్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, అంబేద్కర్ సంఘం నాయకులు టి. మాధవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్, దామరగిద్ద ఆనంద్, వెంకటేష్, చల్ల శ్రీను, బండారి బసవరాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

సిబ్బంది నిర్లక్ష్యంతోనే వనపర్తిలో నీటి సమస్య

వనపర్తి రూరల్ ఆగష్టు 24 ప్రభాతవార్త : వనపర్తిలో గత రోజులుగా వనపర్తిలో తీవ్ర నీటి ఎద్దడి కావడానికి ప్రజలు ఇబ్బంది పడడానికి మున్సిపల్ సిబ్బంది, పాలకవర్గం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరే కారణమంటూ మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిల్ ఉంగ్లం తిరుమల్ ఆరోపించారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల్లో ఏ రోజు కూడా వారం రోజుల నీటి కొరత ఏర్పడినటువంటి పరిస్థితి లేదని నీరు పుష్కలంగా ఉన్న సరైన సమయానికి మంచినీరును వనపర్తి పట్టణానికి అందించడంలో అధికారులు పాలకవర్గం విఫలమైందని ఆయన చెప్పారు నెల రోజుల కింద రిపేర్లు చేయవలసి ఉన్న వాల్స్ పైప్ లైన్లు రిపేర్లను నిర్లక్ష్యం చేసి దీనికి కారణమయ్యారన్నారు. గత వారం రోజులుగా రిపేర్ లో ఉన్నటువంటి పైప్ లైన్లను మరమ్మత్తులు చేసి వనపర్తి ట్యాంకు నీల్లు వచ్చిన స్థానికంగా వాల్స్ పెటర్స్ పనిచేస్తున్నాయో లేదో తెలుసుకోవడంలో అధికారులు కిందిస్థాయి సిబ్బంది ఒక్క నెల రోజుల కింద మున్సిపల్ వైస్ చైర్మన్ దృష్టికి తెచ్చిన అట్టి రిపేర్లను పట్టించుకోవడం తప్పుగా ఈ రోజు మరో రెండు రోజులు నీటి కోరతా ఏర్పడడానికి కారణమని అన్నారు. ఈ సందర్భంగా పోచుగుట్ట వాటర్ ట్యాంకు దగ్గర రిపేర్ చేస్తున్నటువంటి స్థలాన్ని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లాం థిరుమల్ తో కలిసి పరిశీలించిన ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల కింద చేయాల్సినటువంటి రిపేరును ఎందుకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాటర్ ట్యాంకు దగ్గర రిపేర్ ని పరిశీలిస్తున్న మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ వాకిటి శ్రీధర్

కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ

ఉప్పునుంతల,ఆగష్టు 24 ప్రభాతవార్త : రెసిడెన్షియల్ విద్యార్థులకు ఆహార శుభ్రతను పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపిడిఓ మోహన్‌లాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుని ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను వాడాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సూచించారు. విద్యార్థినిల ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జ్వర లక్షణాలు ఉంటే తక్షణమే చికిత్స తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. డైనింగ్ హాల్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వాష్‌రూమ్‌లలో రన్నింగ్ వాటర్ ఉండేలా తగి న చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పిచ్చి మొక్కలను ఏరి వేయాలన్నారు. ఈగలు, దోమల నివారణకు తగిన చర్యలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్శనలో ఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, ఎపిఓ సుదర్శ న్‌గౌడ్, కేజీబివి సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ మోహన్‌లాల్

బొటానికల్ గార్డెన్ అభివృద్ధి అదుర్స్

జడ్చర్ల బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన ఫారెస్టు బీట్ ఆఫీసర్లు

జడ్చర్ల,ఆగష్టు 24 ప్రభాతవార్త : జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను అనుబంధంగా ఉన్న జీవ వైవిధ్య పరిశోధనా విద్యా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర అటవి అకాడమిలో శిక్షణ పొందుతున్న 35 మంది బీట్ ఆఫీసర్లు సందర్శించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.సుకన్య, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.నర్మద పర్యావరణ హిత బొకేతో స్వాగతం పలికారు. గార్డెన్‌లోని వివిధ భాగాలను విద్యార్థి రాహుల్ చూపించి వివరించారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో ఉన్న పాములను అక్కడ భద్రపరిచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియంను సందర్శించారు. అనంతరం శిక్షణా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. గార్డెన్ అభివృద్ధి చేసిన తీరు ఆకర్షించిందన్నారు. విద్యార్థుల పాత్రపై హర్షం వ్యక్తం చేశారు. శిక్షణాధికారుల సమన్వయకర్త రామమోహన్ మాట్లాడుతూ మేమంతా అటవీశాఖలో పని చేస్తున్నా ఎక్కువ అడవుల సంరక్షణ గురించి తెలుసుకోలేకపోతున్నామని కానీ ఈ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఒక్కటీ చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఉన్న అడవులు చూసినట్టే అన్నారు. అంత అద్భుతంగా గార్డెన్ ఉందన్నారు. శిక్షణ పొందుతున్న అటవి శిక్షణాధికారుల పాఠ్య ప్రణాళికలో భాగంగా అనేక అటవీ ప్రాంతాలు తిరిగినా ఇంత జ్ఞానం రాదని ఇక్కడ అనేక రకాల మొక్కలుండడం వల్ల ఉపయుక్తంగా ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి రాహుల్, వాలంటీర్లు అనసూయ, అఖిల పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న ఫారెస్టు బీట్ ఆఫీసర్లు

మొక్కలను నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...

వెల్దండ, ఆగస్టు 24 ప్రభాతవార్త: సకల జీవకోటికి ప్రాణవాయువు అందించే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని తాలూకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో శనివారం దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు గ్రామాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కటు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో దేవాదాయ కమిటీ సభ్యులు కొమ్ము అంజయ్య, లింగమయ్య, మల్లయ్య, తిరుపతయ్య, ఆలయ అర్చకులు శివప్రసాద్‌శర్మ, సంతోష్‌శర్మ, నరహరిశర్మ, దేవాదాయ సిబ్బంది కిషన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

కల్వకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన చందమాల బాల్‌చెన్నయ్య, జహెదాబేగంలో ఇరువురు అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి బాల్‌చెన్నయ్య, జహెదాబేగం కుటుంబాలను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సైదులుగౌడ్, బాలరాజుగౌడ్, కాలే సాయిలు, రాచకొండ శేఖర్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి సర్వే చేయాలి: తహసీల్దార్

లింగాల,ఆగష్టు 24 ప్రభాతవార్త : బిఎల్ఓలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని తహసీల్దార్ తబితారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఓటర్ల జాబితాలో తప్పులు పడిన వాటిని సరిచేయాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సీతారాం, తిరుపతమ్మ, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: అదుపు తప్పి కారు బోల్తా పడిన సంఘటన నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గేట్‌సమీప

అనారోగ్యంతో గద్వాల గ్యాస్ నర్సింహారెడ్డి మృతి

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపి డికె అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే డికె భరత్‌సింహారెడ్డి

నర్సింహారెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 24 ప్రభాతవార్త : గ్యాస్ నర్సింహారెడ్డి అకాల మరణం తీరని లోటని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ అన్నారు. మాజీ ఎమ్మెల్యే భరత్‌సింహారెడ్డితో కలిసి శనివారం గద్వాలలో అనారోగ్యంతో మృతి చెందిన గ్యాస్ నర్సింహారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మా కుటుంబంతో నర్సింహారెడ్డి అనుబంధం విడదీయ లేనిదన్నారు. ఆయన అకాల మరణం తీరని లోటని అన్నారు. నర్సింహారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

నరసింహారెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపి డికె అరుణ, భరతసింహారెడ్డి

కిరాణా షాప్ దగ్ధం : రూ.20లక్షల ఆస్తి నష్టం

ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రభుత్వం తరపున అన్ని విధాలు ఆదుకుంటాం బాధితుడికి భరోసా

వనపర్తి టౌన్ ఆగష్టు 24 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో కమాన్ చౌరస్తా రోడ్డు మార్గంలో రఫీ డ్రెస్సెస్ ఎదురుగా శ్రీరామ ఆంజనేయం కిరాణా షాపు అర్ధరాత్రి 12 గంట 30 నిమాషాలకు దగ్ధమైంది, కిరాణా షాపు యజమాని కృష్ణ తండ్రి మల్లెల మన్యం వయసు 40 సంవత్సరాలు వివరాల ప్రకారంగా గత 17 సంవత్సరాల నుంచి కిరాణా షాపును నడుపుతున్నాను ఆ షాపులో మంటలు రావడంతో చుట్టుపక్క షాపుల వారు మంటలు వస్తున్నాయి అని సమాచారం ఇవ్వడంతో నేను బాలనాగర్ నుంచి వచ్చి చూడగా షాపులో భయంకరమైన మంటలు దట్టమైన పొగలు రావడంతో ఫైర్ సేఫ్టీ అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆర్పారు. ఈ కిరాణా షాపులో సుమారుగా 20 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలపారు, మాకు జీవనాధారం కిరణా షాప్ పై నడుస్తుంది ప్రభుత్వ అధికారులు స్పందించి ఆస్తి నష్టం అంచనా వేసి ప్రభుత్వం ఆదుకోవాలి అని స్థానిక ఎమ్మెల్యే కు ప్రజా ప్రతినిధులకు నా విన్నపం చేస్తున్న అని మాట్లాడారు, రాత్రి జరిగిన ఘటన తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధితునికి ఆర్థిక సాయం అందించారు, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఘటన స్థలానికి వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, కౌన్సిలర్లు, బొప్పనపల్లి వెంకటేష్, విభూది నారాయణ, కాంగ్రెస్ నాయకుల శర్వాందా,మధు చుట్టుపక్కల షాప్‌ల యజమానులు తదితరులు వచ్చి బాధితునికి సానుభూతి తెలిపారు.

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

అవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కల్వకుర్తి, ఆగష్టు 24 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం అవోపా ఆధ్వర్యంలో రూ.40వేలు విలువ చేసే స్కూల్ బ్యాగ్స్‌ను అధ్యక్షులు పాపిశెట్టి సతీష్‌గుప్త చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పోల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు పాపిశెట్టి సతీష్‌గుప్త మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకుండా అవోపా సేవా సంస్థల ద్వారా విద్యాభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాదశోభన్‌బాబు, అవోపా సీనియర్ నాయకులు వీరబొమ్ము గౌరయ్య, జంగయ్య, మహిళా కార్యదర్శి పోల శైలజ, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

లోపాలను సవరించి.. రైతులకు మేలు చేయడమే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ చేసి తర్వాత చట్టం రూపొందిస్తున్నారు. మొన్న రైతుభరోసా, నేడు భూ హక్కుల చట్టం పై ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకుంటుందన్నారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరూ తమ భూమి సంబంధించిన హక్కులు ఏ విధంగా పొందవచ్చు అనేది తెలుసుకోవాల్సిన అవసం ఉందన్నారు. అప్పుడే రైతులు మోసనోకుండా ఉంటారన్నారు. చట్టాన్ని మంచి కొరకు ఉపయోగించాలి తప్ప చెడు కొరకు ఉపయోగించవద్దని ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తే శిక్షలు పడే విధంగా చట్టంలో ఉండాలన్నారు. దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలను రూపొందించడంలో ప్రజా ప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ ఏజెన్సీల అవగాహన లోపం వల్ల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిందని అన్నారు. దొరల భూమిని కాపాడుకోవడానికి చేసిందే ధరణి చట్టం అని చెప్పారు. ఇలాంటి పట్టా భూమి ప్రభుత్వం మార్చాలని విమర్శించారు. ధరణిలో సమస్యలు వస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలనేది లేదని గుర్తు చేశారు. ప్రజల భూ సమస్యలు తొలగించి శాశ్వత పరిష్కారానికి కొత్త భూ హక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. డి.సి.సి.డి చైర్ పర్సన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టిపన్ కేటాయించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, సి.సెక్షన్ సుపరిన్టెండెంట్ కిషన్ నాయక్, ప్రజాప్రతినిధుల, బార్ కౌన్సిల్ సభ్యులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంగడ్డ సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా..

(మొదటి పేజీ తరువాయి)

నాటి గ్రామస్తులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బిసి కమిటీ హాల్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మధుసూదన్ బాబు, శ్రీనివాస్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, కుర్మన్న, జయన్న, ఈదన్న, మన్యం, శాంతన్న, జమ్మిచేడు సురేష్, వెంకటన్న, కొండపల్లి రాఘవేంద్రరెడ్డి, కుర్మన్న, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, ఆనంద్, తిమోతి, అనంతపురం రాముడు, ఆంజనేయులు, ఇమ్మనేయిల్, బిల్డర్ రామకృష్ణ, రవీందర్ రెడ్డి, తిమ్మరెడ్డి, లక్ష్మణ్ ఉన్నారు.

వనపర్తి జిల్లా లైసెన్స్డ్ ఇంజనీర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

వనపర్తి టౌన్ ఆగష్టు 24 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా ఇంనీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం వనపర్తి పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా అశ్విని నందకుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్రాతి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పూరి పాండు రంగయ్య శెట్టి, మహమ్మద్ ఇమ్రాన్ కోశాధికారిగా జి.ఎం ముజీబ్ గౌరవధ్యక్షులుగా ఉదయ భాస్కర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు గా తాజద్దీన్, విష్ణు హకీమ్, మురళి ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జుబేర్ గోపాల్, జ్ఞానేశ్వర్, నితిన్, సాయి, సలహాదారులుగా మక్బూల్ అహ్మద్, కెవిస్ ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా భరత్ వెంకట్ రఘు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువతను సివిల్ ఇంజనీరింగ్ విద్యకై ప్రోత్సహించడం, కార్మికులకు పని నాణ్యత శిక్షణ ఏర్పాట్లు తదితర విషయాలపై నిర్ణయాలు చేసారు. వచ్చే నెలలో జరిగే ఇంనీర్స్ డే ఏర్పాట్లు భారీగా నిర్వహించాలని, ఇంజనీరింగ్ నిపుణులను పెద్దఎత్తున నిర్వహించాలని సమాలోచన చేశారు.

గోనెల రాధాకృష్ణకు సన్మానం

జడ్చర్ల,ఆగస్టు24,ప్రభాతవార్త:రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పలు సేవా కార్యక్రమాలు, నిర్వహించి అవార్డులు పొందిన గోనెల రాధాకృష్ణను జడ్చర్లలోని ఉమెన్ డెవలఎ్ మెంట్ సొసైటీ కార్యాలయంలో శనివారం సన్మానించారు. సామాజిక, ఆధ్మాత్మిక, ధార్మిక,భక్తి రంగంలో సేవలందిస్తూ కళా సేవకుడిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరుగున పడ్డ కళలను వెలుగులోకి తీసుకొస్తున్న రాధాకృష్ణను సన్మానించడం సంతోషంగా ఉందని సభ్యులు పేర్కొన్నారు. వివిధ జాతీయ దినోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాలు సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

రాధాకృష్ణను సన్మానిస్తున్న సభ్యులు

పాఠశాలల్లో ఘనంగా చిన్నారుల కృష్ణాష్టమి వేడుకలు.

గోపికాకృష్ణుల వేషధారణలతో అభినయ నృత్యాలు చేస్తున్న ఠాగూర్ మెమోరియల్ స్కూల్ చిన్నారులు

భూత్పూర్: సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన కృష్ణాష్టమి వేడకుల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

దేవరకద్ర: వేశాధారణ విద్యార్థులతో ఉపాధ్యాయులు

భూత్పూర్,ఆగష్టు 24,ప్రభాతవార్త : ఆది,సోమవారాలు పాఠశాలలకు సెలవుల కారణంగా ఈ నెల 26న జరిగే కృష్ణాష్టమి వేడుకల్ని శనివారం భూత్పూర్ పట్టణంలోని పలు పాఠశాలలు ముందస్తుగా నిర్వహించాయి. ఈ సందర్భం గా పాఠశాలల్లో చిన్నారులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణులు,గోపికమ్మల వేషధారణలతో చిన్నారులు అలరించారు. గోపికల వేషధారణలతో బాలికల కోలాటాలు,చిన్ని కృష్ణుల వేషధారణలతో బాలురు చక్కగా నటించారు. తలపై నెమలిఫింఛాలు,పల్లనగ్రోవులతో అచ్చం చిన్ని కృష్ణుని తలపించే విధంగా అభినయిస్తూ పలువురిని ఆకట్టు కున్నారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల్లో చిన్నారుల కృష్ణాష్టమి వేడుకలకు అనుమతిస్తూ వారికి సహక రిస్తూ చిన్నారులను ప్రోత్సహించారు. భూత్పూర్ పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో బాలబాలికలు రాధాకృష్ణులు,గోపికా కృష్ణుల వేషధారణలతో చాలా చక్కగా అభినయిస్తూ కోలాటాలు,నృత్యాలతో పలువు రిని ఆకట్టుకున్నారు. బాలురు చిన్నికృష్ణుల అభినయంతో పాటు కోలాటాలు ఆడి,ఉట్లుకొట్లారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వేదాంతం వెంకటయ్య,ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరిలతో పాటు ఇతర ఉపాధ్యాయులు చిన్నారులను అభినందించి ప్రోత్సాహించారు. ఇక పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గోపికలు,చిన్నికృష్ణుల వేషధారణలతో చాలా చక్కగా అభినయించిన పాఠశాలల చిన్నారులను చైర్మన్ అభినందించారు. చిన్నారులను ప్రోత్సాహించిన కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం)ను చైర్మన్ ప్రసంశించారు. పట్టణంలోని న్యూ ఎరా టాలెంట్ స్కూల్‌లో కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ వేషధారణలతో చిన్నారులు పలువురిని అలరించారు. గోపికాకృష్ణులరించిన పాఠశాల చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ వి క్రాంతికుమార్ అభినందించారు.

అలరించిన చిన్ని కృష్ణులు

దేవరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో దోకూర్ తపోవన్ ప్రవేట్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘన ంగా నిర్వహించారు. పాఠశాలలో ప్రతి ఏడాది శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘన ంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను సాంప్రదాయరీతలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉట్ల కార్యక్రమాన్ని ఉంతో ఉల్లాసంగా నిర్వహించారు. శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం ంచారు. వేశాధారణలో పలు సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొన్న విధ్యార్థులు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలప్రిన్స్‌పాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి,ఉపాధ్యాయులు చంద్రయ్య,నరసింహ్ములు, అమీర్,పావని,అనురాధ,ఉమ,సబిహ,స్వాతి,స్వప్న,శిరీష,భార్గవి,గౌతమి,కవీన్,కరిష్మ,కళ్యాణి,మౌనికలతో పాటు విధ్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతి పాఠశాలలో ..

ఇటిక్యాల ఆగస్టు24 ప్రభాతవార్త:శ్రీకృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని ముందస్తుగా శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి టెక్నో పాఠశాలలో చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని గోపికలు వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. గోపికలు, కృష్ణులు కలిసి నృత్యాలు ప్రదర్శించి ఉట్టి కొట్టడం గోపికలు కృష్ణులు కలిసి ఊయలలు ఊగారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి అంటే శ్రీ కృష్ణుడు అష్టమి రోజున జన్మించినందుకు గాను ప్రతి సంవత్సరం అష్టమి రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటామని చిన్నారులకు వివరించారు. అనంతరం చిన్నారులకు, ఉపాధ్యాయ బృందానికి ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీని వాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంధ్య శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణ గోపిక వేషధారణ

బిజినపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త : శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని మండలంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని వేషధారణ, గోపిక వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేపట్టిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సరస్వతి టెక్నో పాఠశాలలో, శ్రీకృష్ణుడు గోపికల వేషాధారణలో చిన్నారులు

సరస్వతి టెక్నో పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

బిజినేపల్లి: కృష్ణ గోపిక వేషధారణలో చిన్నారులు

నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నీటిపారుదుల శాఖ అధికారుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి 24, ప్రభాతవార్త: జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ మేఘారెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టే, గతంలో చేపట్టిన కాలువలో నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కర్నె తాండ లిఫ్ట్ కు సంబంధించి విద్యుత్ ఉపకేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గణపురం మండలం మామిడి మాడ చేయాలన్నారు. మామిడి మాడ గ్రామానికి చూడాలన్నారు. కెనాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్లు కాలువలు పై ఏర్పాటు చేయాలన్నారు. డి8,డి2,ఎమ్‌జె3,ఖాన్ చెరువు పనులపూ ప్రత్యేక దృష్టి సారించి త్వరగితిన పూర్తి చేయాలన్నారు. రేవల్లి మండలం తలుపునూరు తాండ 6ఏ రెగ్యులేటర్ దగ్గర మరో రెగ్యులేటర్ నిర్మించి నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు. పి.జ,పి పంటకాలను ప్రధాన కాలువలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఈ మధూసూదన్ డిఈలు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

డ్రగ్స్, గంజాయికి యువత బానిస కావొద్దు

కొల్లాపూర్, ఆగష్టు 24 ప్రభాతవార్త : జిల్లాలో యువతీ యువకులు డ్రగ్స్, గంజాయికి బానిసలు కావద్దని నేటి యువకులే రేపటి పౌరులుగా ఆదర్శంగా మెలగాలని నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ రఘునాథ్ అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ పురవీధులలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ గాయత్రిలు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మహమ్మారిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ దాని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్న సందర్భంలో యువత గంజాయి మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకునే దిశగా అడుగులు వేయకుండా వారికి అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేసేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు యువతతో కలిసి పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆర్డీఓ కార్యాలయం ముందు ర్యాలీని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ మాట్లాడుతూ గతంలో ఇలాంటి అవగాహన ర్యాలీలు నిర్వహించిన పరిస్థితి లేదని నేడు ఎందుకు వస్తున్నదన్నది ఆలోచించాలని సోషల్ మీడియాలో మంచిని వదిలేసి చెడు వాటికి ఎక్కువ ఆకర్షితులవుతున్నారన్నారు. రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల సంస్కృతి మనదేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వాళ్ల దురలవాట్లను మనకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగల్చవద్దని సూచించారు. అనంతరం డ్రగ్స్, మహిళల రక్షణపై చిన్నారి ఆలేఖ్య పాడిన ర్యాప్ సాంగ్ ఆలోచింపజేసింది. సిఐ మహేష్ విద్యార్థులుతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిఐ నాగిరెడ్డి, కొల్లాపూర్ ఎస్సై హృషీకేశ్, కోడేర్ ఎస్సై గోకరి, పెంట్లవెల్లి రామన్‌గౌడ్, పెద్దకొత్తపల్లి సతీష్, ఎక్సైజ్ సిఐ నాగిరెడ్డి, ఎస్సై హనుమంతు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

దవాఖానకే సుస్తి

దవాఖాన ఆవరణలో అపరిశుభ్రతః సీఐటీయూ

కొత్తకోట, ఆగష్టు 24 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని మదనపురం రోడ్డు వైపు గల బస్తీ దావఖాన పేరుకు మాత్రమే కొనసాగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్ ఆరోపించారు. శనివారం బస్తీ దవాఖానను అయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కరోనాకాలంలో వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఇక్కడ బస్తీ దావఖానను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక డాక్టర్‌ను నియమించి మైనార్టీలు రెడ్డిస్ వీవర్స్ కాలనీవాసుల బీడీ కార్మికులు ప్రతిరోజు వైద్యం కొరకు 40 నుంచి 50 మంది వైద్య చికిత్స పొందేవారని గుర్తు చేశారు. ఏడాదిగా ఒక వైద్యుడు కూడా రావడం లేదని కేవలం ఒక ఆశ కార్యకర్త మాత్రమే ప్రతిరోజు రావడం జరుగుతుందని చెప్పారు. కాంపౌండ్ వాల్ ఆవరణలో చెత్తాచెదారం కంకర బొడ్డెలు వెలుగు ఆఫీస్‌కు సంబంధించిన రైతు పనిముట్లు నాగేల ట్రాక్టర్లు ఉంచారన్నారు. వీటితోడు పేషంట్లను చూడటానికి డాక్టరు లేకపోవడం మరి దారుణమని ఆరోపించారు. ఇందులోనే వికలాంగుల పునరావస కేంద్రం ఉందనన్నారు. రెండు నెలల క్రితం మహిళ కుట్టు కేంద్రం ఏర్పాటు చేశారని వాటితో పాటుగా చెప్పా చేయకుండా ఒక ట్రాన్స్‌ఫారం కోసం హుటాహుటిన పిల్లర్స్ నిర్మించారని, రెండు గదుల్లో వైద్య సేవలు అందుతున్నాయని ఆరోపించారు. వికలాంగులకు సరైన సౌకర్యాలు లేవన్నారు. దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బస్తీ దవఖాన ను పరిశీలిన చేసి వీటి పైన దృష్టి పెట్టి తక్షణమే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అడవి పందిని చంపిన వ్యక్తులకు 14రోజుల రిమాండ్

లింగాల, ఆగష్టు 24 ప్రభాతవార్త : మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలంలో ఈనెల 12న విద్యుత్ షాక్‌తో అడవి పంది మృతి చెందిందని ఎఫ్‌ఆర్‌ఓ ఎంఎ సూగూరు తెలిపారు. ఫారెస్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అప్పాయిపల్లి గ్రామానికి చెందిన బుసమోని శివరాం, బతికే ఆంజనేయులు ఇద్దరు ఈ నెల 12న తన పొలం చుట్టు పందుల బెడద నుండి పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ పొలం చుట్టు విద్యుత్ కంచె అమర్చారు. విద్యుత్ షాక్‌తో అడవి పంది మృతి చెందింది. ఫారెస్టు అధికారులు పంచనామా నిర్వహించి వీరిపై కేసు నమోదు చేసుకుని అచ్చంపేట కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించి, కల్వకుర్తి సబ్ జైలుకు తరలించినట్లు ఎఫ్‌ఆర్‌ఓ తెలిపారు.

బాలానగర్ వైన్ షాపులలో చోరీ

బాలానగర్,ఆగష్టు 24 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వైన్ షాపులలో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగినట్లు వైన్ షాపు నిర్వాహకులు, పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని దుండగులుపై రేకులను కత్తిరించి షాపులోకి దిగి చోరీకి పాల్పడ్డారని, ఎటువంటి మద్యం బాటిళ్లను తీసుకెళ్లలేదని తెలిపారు. అయితే మూడు వైన్ షాపు కౌంటర్లలోని రూ. 12 వేలు చోరీకి గురైనట్లు నిర్ధారించినట్లు తెలిపారు. షాపు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపాజీ వెల్లడించారు.

నేడు పేటలో విద్యుత్ అంతరాయం

నారాయణపేట టౌన్,ఆగష్టు 24 ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11 కెవి ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహ్మద్ రఫీ తెలిపారు. బస్సు డిపో, సాయివిజయ్ కాలనీ, సింగార్‌బేస్ కాలనీ, సరాఫ్ బజార్, దర్గా ఏరియా, కుమ్మరివాడి, దామరగిద్ద రోడ్డు, అగ్రహార్‌పేట ఏరియా, అలాగే యాదగిరి ఫీడర్ కింద యాదగిరి రోడ్డు ప్రతిభ కాలేజ్ బ్యాక్ సైడ్ ఏరియా శాతవాహన కాలనీ, గురుకుల స్కూల్ సత్యనారాయణ ఆలయ ఏరియా పళ్ళ ఎక్లాస్‌పూర్ రోడ్డు వస్తాయి.

సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం

నారాయణపేట టౌ